బాబూమూవీస్‌వారి రెండవ చిత్రం

'మంచిమనుషులు' చిత్ర నిర్మాతలు బాబూమూవీస్ వారు రెండవ చిత్ర నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆచార్య ఆత్రేయ, శ్రీశ్రీ, ప్రాణమిత్రులు, పంతి దర్శకుడు శ్రీ కె.విశ్వనాథన్, దర్శకుడుగా శ్రీ అచ్చి సుబ్బారావు గార్లు పనిచేస్తారు. నాయకుడు గా మాత్రం నా శేశ్వరరావును ఎన్నుకున్నట్లు తెలుస్తున్నది.

"స్త్రీసామ్రాజ్యం"

పురుషోత్తమా పిక్చర్సువారి "స్త్రీసామ్రాజ్యం" చిత్రం నవంబరులో విడుదల కావచ్చు. ఇందులో; అంజలి, మాలతీదేవి, మిక్కిలినేని, రేలంగి, గౌరీతి, రాంనింగు ఇంకా - పాటల రికార్డింగు జరుగుతున్నది. దర్శకత్వం: కె. వేంబు, సంగీతం: టి. జి. లింగప్ప, కథ, మాటలు: పి. ఎస్. ఆర్. ఆచార్య, గ్రాఫిక్స్, పాటలు: పి. సర్వేశ్వరయ్య శాస్త్రి, కె.వసంతరావు, బి.ఎస్.నారాయణ.

సౌంపుగ వ్రాయుటకు
కృష్ణవేణి
సిరా

నేషనల్ ప్రోడక్ట్స్ సిండికేట్,
మద్రాసు - 21

'కోప్ - ఫాబ్రిక్స్'
చేనేత వస్త్రాలు
నూతనమైన డిజైన్లలో చీరెలు, జాకెట్టు గుడ్డలు, షర్టింగులు, దుప్పట్లు, వగైరాలు
చలువచేసి క్యాలండరు చేయబడిన మల్లులు, లాంగ్‌క్లాత్, కలరుపాప్లిను, మల్లిన్లు, చెక్ షర్టింగులు, కొత్తగా విడుదలైనవి.
పక్కా రంగులు - ఎక్కువమన్నిక - సరసమైన ధరలు
ఆంధ్రప్రదేశ్ అంతటాగల మా విక్రయశాలలో లభించును
రూపాయకు 5 న. పై. రిబేటు ఇవ్వబడును
ఆంధ్ర చేనేత సహకారసంఘం, లి.,
విజయవాడ - 2

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు

ఉమా అసలు బంగారురేకు కవరింగు నగలు
TRADE MARK UMA REGD. NO. 89232
యెల్లప్పుడు లాభకరమైనవి

అవునండి! ఉమా నగలు లాభకరమైనవి
అనేక సంవత్సరములు మన్నికగా యుండును
GENUINE GOLD SHEET COVERED UMA JEWELLERY MFRS & EXPORTERS

UMA GOLD COVERING WORKS
H.O. UMA MAHAL * MASULIPATAM...
SALES DEPOTS:
90, CHINA BAZAAR MADRAS-1 | 581, SIVALAYAM St., VIJAYAWADA-1 | 104, AVENUE Rd., BANGALORE-2

"ఉమా" గోల్డు కవరింగ్ నగల వెలలు

"ఉమా" బొత్తాము రు. 1-00
"ఉమా" పట్టలింకులు జతకు 2-00
"ఉమా" 38 డైస్టులు జతకు 6-00
"ఉమా" పైడివంకి గాజులు జత సైజు 2 4" రు. 10-80
"ఉమా" 203 జడగాజులు జత సైజు 2-4" రు. 14-40
"ఉమా" 204 రేడియో గాజులు జత సైజు రు. 2-4" రు. 18.00

వి. పి. పార్సిలు ఛార్జీలు రు. 1-37 ఇదనం.

ఆర్డర్లు, క్యాటలాగు, ఉత్తరప్రత్యుత్తరములకు హెడ్డాఫీసు వ్రాయవలయును.

స్కెచ్:

కూటికోసం - ★ ★ కోటి విద్యలు

ఉద్ధనగరం నాకు కొత్త. నాకే కాదు. ఈ నగరానికొచ్చే వాళ్ళందరికీ ఇది కొత్తదే.

ఈ కొత్తనగరం ఒక కొత్త ప్రపంచం లాంటిది. ఈ ప్రపంచ ప్రత్యేక విశేషాలలో కొన్ని:

ఈ నగరం నిమిషాలపై నడుస్తుంది. ఇది నడుస్తూందో, ఏడుస్తూందో తెలీదు. ఇక్కడి నవ్వూ, ఏడుపూ జేబులూ, మాటలు క్రింద నే వుంటాయి.

ఇక్కడి నాగరికత మనిషినిటారుగా నిలబడి ఊపిరి పీల్చుకోడానికి వ్యవధి ఇవ్వదు.

ఈ పైసా మార్కు విలువ లేని ప్రపంచంలో పక్కవాడు చస్తూంటే పట్టించుకోవడం మహాపాపం.

నాలుగు రోజులనించీ ఈ నగర వీధులను తుడుస్తున్న నా పైజామా చెంగుకు కోపమొచ్చింది. నా కాలికి మడతపడింది.

నేను పడిపోయి, పదడుగులు ముందుకు వెళ్ళి నిలబడ్డాను.

ఓ బారెడు పైజామాముక్క ఉత్సాహంతో విడిపోయి, దుమ్ములోంచి నడుచుకుంటూ, పులివి స్రతిలోపోట్లాడుతూన్న కుక్క నుట్టెపై పడింది.

కుక్కకు కోపంవచ్చింది. అందునా బజారు కుక్కకు అంతెత్తుకు కోపం గాదు వచ్చేది. తనహక్కును నేనేదో అపహరించబోతున్నానని కొంది. బస్తీ కుక్కలకు తమ హక్కులేమిటో బాగా తెలుసు కూడా నే మో; బయ్యా... మంటూ ఒక్క ఉదుటున పడిగబాలు ముందుకు పరుగెత్తుకొచ్చింది. మళ్ళీ ఏమనుకున్నదో ఏమో - తలవంచుకు వెనక్కు తిరిగింది.

నేను నవ్వులోబోయి, నీరసంగా మెడ తిప్పుకున్నాను కొక్కెరతగిలిన కోడిపుంజులా.

ఎదురుగా కనిపించింది - తాటి

రచన:

అడ్డుమిల్లి

కాయలంత అక్షరాలతో ఒక బోర్డు: 'జంతుప్రదర్శనశాల.'

ఆ బోర్డును చూస్తూ ఫక్కున నవ్వాలనుకున్నాను. కాని, కడుపులో ప్రేవులు మడతపడినట్లుగ నొప్పి గుండెలవెంట తన్నింది. నవ్వోద్రయత్నం విరమించుకున్నాను.

విచిత్రమైన ఈ కాష్ఠ ప్రపంచంలోనూ ఈ బోర్డు ఒక వింతగానే వుంది.

జంతువులకు అనువాదాలయిన మనుషులు జంతువులను విడిగా ఒక చోటవుంచి ప్రదర్శించడం నేటి నాగరికతా లక్షణం కాదని నా వుద్దేశం. పోనీ ఆ జంతువులతోపాటు ఒక మనిషినికూడా బోనులో వుంచి ప్రదర్శించితే, ఆ బోర్డుతో నా కలాంటి అభిప్రాయభేదమూ లేదు.

చిత్రకారుడి అసంపూర్ణ ఇంద్రధనుస్సులా వున్న ఆ బోర్డువైనుంచీ క్రిందికి దిగింది నా చూపు. వాడి తూపులలాంటి ఆ చూపులు ఒకవ్యక్తిపై నిలిచిపోయాయి.

గేటుప్రక్కనే దిష్టిబొమ్మలా, లేదా పురాతత్వ పరిశోధకుడిలా నిలబడి వున్నాడతడు. ఒక చేతిలో తుపాకీ, ఒక చేతిలో కాలుతూన్న బీడీవుంది.

వగలాడిలా పొగలాడిపోతున్న ఆ బీడీని చూస్తూంటే, నేనూ ఒక దమ్ము పడితే, బాగుండు ననిపించింది.

జేబులు తడుముకున్నాను. ఒక్క బీడీకూడా లేదు. వెధవ బీడీలు.

బీడీకట్టాలన్నంటి పళ్ళిపుస్వర్ణ బిరాంయకుని నన్ను పిలుస్తున్నా డతడు. నన్నే నా పిలిచేది?

వెనక్కు తిరిగి చూశాను. గడ్డిపుక్క పిచ్చిగా పులి విస్ఫోళనను చింపుతోంది. అదితప్ప మరివరూ లేరు నా వెనక. ఇటు తిరిగాను.

అతనింకా చెయ్యి ఊపుతూనే వున్నాడు. కనుక అతను పిలిచేది నన్నేనన్నమాట.

బీడీయిస్తాడో, గేటుముందు నిలబడి నందుకు బొమికి విరగదంతాడో అని జంకుతూ జంకుతూ వెళ్ళాను.

ఓ మాంచి ఫుట్టిగా బీడీపుముల్లాగి, దాన్ని బూటు కాలికింద వేసి తొక్కుతూ. ఆ పొగతోపాటు ఆవలించాడు. చిరాకులు వేశాడు. తుపాకుజం మార్చాడు. టిక్కు టిక్కు మంటున్న నన్ను చూసి మీసం మెలివేస్తూ "మన నామధేయం చెప్పుచ్చి" అన్నాడు.

నేను తెల్లబోయాను. అయినా పేరు చెప్పాను.

"నీ ఉద్యోగివైనిలుంటిలా?" అన్నాడు నన్ను గాదిగా చూస్తూ. బొంగుట్టు తెలతీప్పాను.

"అబ్బుసంబుగాదు ఆ బ్బాయీ! ఈపు ఇన్నిఘామిలో ఉద్యోగా న్వేషణా చిత్తుల్ల దారి తెలుగుని బ్రవ లంబోలు నడయాడు యువకుల నపేరుల జూచిన. ఏ యాశ్రమమున నుంటివి - గృహస్థాశ్రమమునా, బ్రహ్మచర్యాశ్రమమునా?"

చెప్పాను.

"తలంచితి దలంచితి. ఘోరమహాపాతకము సేతువా?" అంటూ ఒక బీడీ అందించాడు.

నేను బీడీ నోట్లో పెట్టుకున్నాను. అతనే వెలిగించాడు!

"ఇత నెవరు? పగటివేషధారా? పిచ్చాసుపత్రిలోంచి పారిపోయివచ్చిన వాడా? సి.ఐ.డి. యా? కాక ఒక వింతి మృగమా?" అని ఆలోచించుకుంటుండగా "అస్మద్రాజా స్థానంబున యుద్యోగంబు నిప్పించెద; కదుంగడు జాగరూకుండవై కేసెదవా?" అన్నాడు.

ఆకాశం తిరిగి తిరిగి నా నెత్తిపై పడిందా అనిపించిందినాకు. 'ఉద్యోగం చేస్తావా?' అని ఎదుటివ్యక్తి నన్నడిగే టప్పటికి, కలలేనో, మాయలేనో అనిపించింది. ఏమయినాగాని - "బాబూ! ఇదిగో నా డిగ్రీ - మీ పాదాల ముందుంచుతున్నా. మీ రేమన్నా చేయండి. మీదే భారం. నాకుమాత్రం..."

ఏవో ఏవో అనబోయాను. ఏమీ అనలేకపోయాను. గొంతు పూడిపోయింది. రోదించాను.....

"ఊర డిల్లు మూర డిల్లును వత్సా! నీ దుఃఖము నా గుండెల కరగించు నున్నది. నీ కుద్యోగంబు జేయించెద రమ్ము నా వెంబడి..."

అంటూ నా రెక్క పట్టుకొని ఒక దుకాణంలోనికి లాక్కుపోయాడు.

మేము వెడుతుంటే మా దారి కిరువైపులా వున్న బోసులోని జంతువులు నవ్వుకున్నాయి.

* * *

లోపలికి- ఒక బంగళాలోకి తీసుకుపోయాడు. ఒక ఆఫీసుకు పరిచయం చేశాడు. ఆ తర్వాత తన దారిన తాను వెళ్ళిపోయాడు.

ఆ ఆఫీసరు మాట్లాడుతూంటే - సంగీత స్వరాలు అతని నాలుకపై పలుకుతూన్నట్లుగావుంది!

"సంచిది. మరచిపోకండి - మేము చెప్పు నిబంధనలు. ఉదయం, సాయం సమయాలలో ఉచిత భోజనం పెడతాం. ఉదయం ఆరు గంటల నుంచి పదకొండు గంటలవరకు మధ్యాహ్నం మూడు గంటల నుంచీ రాత్రి తొమ్మిది గంటల వరకూ మొత్తం పదకొండు గంటలు మీ డ్యూటీ. జీతం నెలకు తొంభై రూపాయలు. వారం వారం బట్వాడా. ఏ సందర్భంలోనూ సెలవు లుండవు. ఏవైనా పొరపాట్లు జరిగితే కాల్చి అవతల పారేస్తాం. ఏమంటారు?"

"చిత్తం. అంగీకరిస్తున్నాను" అన్నాను. ఉద్యోగం దొరికిందే చాలు నుకున్నాను. ఉబ్బి తబ్బిబ్బయాను.

అతడు నా ముందు ఒక ఫారం వుంచి, కలంతీసి సంతకం చేయవలసిం చోటు చూపించాడు.

"సంతకం పెట్టు. ఇదిగో అడ్వాన్సు. రేపు ఉదయం ఆరింటికి డ్యూటీలో వుండాలి" అన్నాడు.

"ఇంతకూ నా డ్యూటీ ఏమిటో, ఉద్యోగపు హోదా ఏమిటో..."

"ఏమీలేదు. నిన్న మన లోనులోని భల్లూకం ఒకటి తప్పిపోయింది. దాని కొరకు వెతుకుతున్నారు మన మనుషులు. అది దొరికేంతవరకూ దానిస్థానే దాని అవతారంలోనే మీరుండాలి. భల్లూకం దొరికాక మీ ఉద్యోగానికి ఉద్వాసన జరుగుతుందని మీరు భయపడకండి; మీకు మరో ఉద్యోగం ఎప్పుడూ సిద్ధంగానే వుంటుంది. సంతకం పెట్టండి. రేపు పీగంట ముందుగా వస్తే, ఇప్పుడు మిమ్మల్ని ఇక్కడకు తీసుకురమ్మన్నవారు మీకు భల్లూకపు నటన నేర్పుతారు. వారు గొప్ప పౌరాణిక, జానపద, చారిత్రక నటులు సుమా!"

నగ్నసుందరి

చిత్రం: కరిపెట్టి అచ్యుతరావు.

"ఓ సిగరెట్ ఆఫర్ చేశాడు. అడ్వాన్సు డబ్బు నాచేతిముందుకు తోశాడు.

ముందుగా ఘట్టిగా నాలుగు దమ్ములు సిగరెట్‌లాగాను. అడ్వాన్సు అందుకున్నాను. సంతకం పెట్టేశాను...

తరువాత తెలుసుకున్నాకు చేసు - ఆ జంతుప్రదర్శనశాలలో ఉండి, నిరుద్యోగులయిన మానవులేనని.

కూటికోసం కోటివిద్యలు...

విషణ్ణులు

పూటకు ఎడికెడు మెతుకులు
నీటికి లేనట్టివారు
ఆకలితో అహర్నిశం
అలమటిస్తినారు చూడు.

కుండులేక మాతులేక
రోగవ్యథకు తాళలేక
అనుక్షణ ఆవరణలో
అసువులు బాసెను చూడు.

వాడలేక నీడలేక
కడు ఇడుములు పీడలేక
బాధితులతో బ్రతుకుచున్న
నిరుపేదల మోము చూడు.

ఒంటరిండ బట్టలేక
కంటినిండ నిద్రలేక
ఇంటింటికి భిక్షార్థై
కుంటివారు దిరిగె చూడు.

ఎండిపోయిన గుండెలతో
ఎదిరిస్తున్న మిన్ను
ఆత్మహత్య చేసుకొన్న
అనాథం శవాల్ని

చూసినయ్య కుమారయ్య
ఇదు ఎలాగు తెలుస్తాయి
చూడరయ్య లక్ష్మీపతి
లక్షలకొలు దిలిగిపోవు.

- దేవరకొండ దుర్గాప్రసాద్

కోర్కెల దీపావళి

అతడు: వెలిగించు సఖీదీపం
బిలసిల్లగ సీరూపం
ఆమె: వెలిగింతు సఖాదీపం
వేడుక విరిసినవంటనె
తెలుగుతల్లి పాపలంత
తేరుకొనీ ముందుకొచ్చి
ఎదిగిపక్షు విజ్ఞానం
ఏరులుగా పారిందిన ॥వె॥
గుండెలలో నున్నదివ్వె
కొడిగట్టని తారకవై
మనిషిని మనిషిగ జూపి
మంచిరోజు రాగానే ॥వె॥
అతడు: కర్దరు కుంకుమబొట్టు
కుదురుగ నీ నుదుటనెట్టి
పద్దంబు మురోచ్చే
పప్పుస నవిరుచేతుల ॥వె॥
చిప్పుర్తు బట్టివలె
చిరునవ్వులు చిందిస్తూ
మతాబాల వెలుగుల్లో
మంజుల గానంచెస్తూ ॥వె॥
ఆమె: కర్దరు తప్పినతాత
బుద్ధులన్ని పాటిస్తే
సిద్ధించిన స్వారాజ్యం
వర్ధిల్లెడి వరహాలదివ్వె ॥వె॥
మానవాళి అభ్యుదయస
మృదుతలు పుష్పించగానె
మానవతయె ప్రతిగాగ
మంజుల గానంచేస్తూ ॥వె॥
అతడు: సత్యభామ సహాయత్వం
ఇచ్చెను కృష్ణునికిజయం
ఇచ్చితివోక సత్యకాంతి
చూచ్చుసమిది సత్యక్రాంతి ॥వె॥
ఆమె: నరకుని అంతమునకు
నలువైపుల దివ్వెవలెగె
న్యాయానికి విజయంలో
సవదివ్వెలు కట్టువలెగ ॥వె॥
ఇద్దరు: నారోక సలియుంగాన
నీ కోరిక నిజమైన
మీదుకొట్ట దీపమాల
నందకోరిక మీదమాల
వెలిగింతు సఖా!
వెలిగింతు సఖీ!

—కొండపల్లి కోటేశ్వరమ్మ

చెవిలో మాట

చిత్రం: కరిపెట్టి అచ్యుతరావు, చిత్రాన్ని ప్రదర్శనార్థం పంపిస్తున్నారు.

ఆసియా ఆఫ్రికా ఫిలిం ఉత్సవాలు

జయపూర్‌లో ఏర్పాటు

జయపూర్‌లోవున్న స్థానిక ఆసియా-ఆఫ్రికా సంఘీభావ సంఘాలవారు వచ్చే జనవరిలో ఆసియా ఆఫ్రికా ఫిలిం ఉత్సవాలను జరపడానికి నిశ్చయించుకొన్నారు.

ఇందుకోసం ఒక సన్నాహక మిటీ కూడా ఏర్పడింది. సోవియట్ యూనియన్, జపాన్, ఇండోనేషియా, బర్మా, విన్నా ఆసక్తి కలిగిన కులనుండి తమ సహకారం యివ్వగలమని తెలుపుతూ అప్పుడే జాబులు వచ్చాయి.

ఈ ఉత్సవాలతోపాటు గ్రంథాల, ఫొటో ఎగ్జిబిషన్లనుకూడా ఏర్పాటు చేస్తున్నారు.

• • •

పారిస్‌లో త్వరలోనే జరుగబోతున్న ప్రపంచ ఫిలిం ఉత్సవాలకు ప్రఖ్యాతి పొందిన తెలుగు దర్శకుడు శ్రీ నాగయ్య తాను నిర్మించిన "త్యాగయ్య" చిత్రాన్ని పంపుతున్నారు.

నవకవితో - ఇంటర్వ్యూ!

- కె. యాదవరెడ్డి

★

కవీ! అభ్యుదయ నవకవీ
కాలం గుండెలోగీసిన గీతలలో
ఈ యుగానిదేనా నీ కవిత

అవును ఈ యుగానిదే!
యుగధర్మం పిలుపు విని
ఈనాటి నిజాన్ని నగ్నం చేస్తు
నిర్మొహంగా - నిజాయితీగా
మానవుని ముసుగువిప్పి
చివాట్లతో చివాలున లేపి
బ్రతుకులోని అంతరే విశ్వాన్ని - చూపుతూ
మార్గం నిర్దేశించాలనేదే-
నా యత్నం -
అదే నా యుగగీతం

★

పురి నేటి నూతన పథానికి
ఏది నీవు చూపించిన ఆశాసౌధం?

యంత్రం పనిముట్లతో
మెదడు మొద్దుచేసుకొంటూ
యాంత్రికంగా బ్రతికేస్తున్నవాడి
విసుగు - విరాగం నెట్టెసి
నా భావాల సౌధంలో శరణుకల్పించి
ఆశాసముద్రంలోకి తీసుకెడుతున్నాను.
ప్రతి పాతపై కొత్తమెట్ట వేస్తుంది
కొత్తపై మరో కొత్త నిలుస్తుంది
అ సరికొత్తనే, కొలుస్తుంటాను!

★

కాని పాత-కొత్తలు దులుపుకొని
సరికొత్తను కొలిచే
నవ్యత ప్రమాణం ఏది?

నవ్యత ప్రమాణం ప్రభవిస్తోంది
మనిషికి మనిషికి మధ్య సంబంధాలు
స్త్రీ - పురుష జీవన స్నేహాలు
స్వేచ్ఛలో - అర్థిక స్వతంత్రతలో
తమకు అనుదైనక్రమంలో
చిరాన్వేషిత ఆనందాన్ని
నిండుగా జీవితం అనుభవిస్తూ
నవ్యత ప్రమాణం పొందుతోంది!

★

నీ వెనక వొరిగినవారి
త్రిదళాధిపు వారసత్వం ఏమిటి?

ఇంతవరకు వాళ్ళు
కొంతవరకు నేను
గతంపై విరుచుకపడ్డాం,
ఇక ఆ తతంగం ఇంతటితో సమాప్తి.
వారిచ్చిన వారసత్వం
ఈ సందిగ్ధ బ్రతుకుల్లో
ఆశా-స్వాతంత్ర్యాలతో
ముందుకు సాగమని ఇచ్చింది సందేశం.

★

నీ నినాదాల ప్రతిధ్వనేకాని
సమగ్ర జీవిత ప్రతిబింబం ఎక్కడ?

అవును ఎక్కడ?
నత్తగుల్లలాంటి కర్కశజీవులు
రక్తం పీలుస్తున్న పాతసంస్కారాలజెల్లలూ
పీల్చి పిప్పిచేస్తున్న రాజకీయవాదులూ
ఆకలి తీర్చుకోలేని దరిద్రనారాయణులూ,
వీళ్ళల్లో ఏది సమగ్ర జీవితం?
రచించి ప్రపంచినా!
అరోజు
రాజాశ్రయంలో తనపరిగి
సంతాన్ని మర్చిన సాహిత్యం,
ఈరోజు
ప్రభుత్వ పరాశ దినబత్తెలకి
స్వయాన్ని మరిచిన సాహితీవేత్తలు
సాహిత్యరంగాన్ని శాసిస్తూంటే
ఆ అవకాశం ఎక్కడ?

* * *

నవకవీ! నీలోని నీమాటేమిటి?
నిన్ను నీవు నిలదేసుకొని
ఒక్కసారి కనుక్కో అమాట!
మనిషిలోని మానవత్వాన్ని వెలికితీసి
మనిషి కళ్ళతో ప్రతిదాన్ని చూడు
ప్రతి గుండెలోని తహ తహను
నీలోని ఆవేదనతో కదిలించి
అబద్ధం - నటనలను ఖండించి
మెప్పుతో మురిసే దేవుళ్ళను తోసేసి
నిస్తేజ ప్రాణులతో
శబ్దాల పాత్రలతో
అక్షర అమృతం వొలికించు.